## ఆలయాల్లో శరన్నవరాత్రోత్సవాలు




విజయనగర్ కాలనీ బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో కొలువైన అమ్మవారు

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 16 : శరన్నవరాత్రోత్సవాలు అమ్మవారి ఆలయాల్లో కొనసాగుతున్నాయి. సోమవారం విజయనగర్ కాలనీలోని హనుమాన్ దేవస్థానం ఆవరణ లోని బాలత్రిపుర సుందరి ఆలయంలో అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విజయ దశమి వరకు పూజలు కొనసాగుతాయని ఆలయ ఈవో శ్రీనివాస శర్మ పేర్కొన్నారు. 16న సోమవారం అన్నపూర్ణ దేవి, మంగళవారం గాయత్రిదేవి, బుధవారం మహాలక్ష్మీ దేవి , గురువారం లలితా దేవి, శుక్రవారం మహాకాళి దేవి, శనివారం మహా సరస్వతీ దేవి, ఆదివారం కనకదుర్గా దేవి, సోమవారం మహిషాసుర మర్ధిని, మంగళవారం విజయ దశమి రోజున శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా భక్తులకు దరన్శనమిస్తారన్నారు. ఉదయం 5 : 30 నుంచి రాత్రి 8 : 30 గం టల వరకు అభిషేకం, అర్చనలు, కుంకుమార్చన, నిత్య హోమం, అలంకారం, సాముహిక లలితా సహస్ర నామార్చన పాయణం కొనసాగుతాయన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అర్చకులు వైదిక నిర్వాహకులు అశోక్ జోషి ఆధ్వర్యంలో అమ్మ వారికి నిత్య సేవలు అందుతాయన్నారు. ఈ పూజల్లో నిత్యం శివాలయం అర్చకులు శ్రీనివాస శర్మ, రామాలయం అర్చకులు రాజ్‌కుమారాచార్యులు, హనుమాన్ ఆలయం అర్చకులు రామేశ్వర్ జోషి పాల్గొంటారని వివరించారు. 22న చండీ హోమం ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఈవో వివరించారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం డివిజన్‌లోని సోమవారం మహిళలు, యువతులు బతుకమ్మ పండుగ సందర్భంగా పాటలు పాడుతూ సంబురాలు చేసుకున్నారు. టోలిచౌకి, షేక్‌పేట్ ప్రాంతాల్లో సెలవులు కావడంతో విద్యార్థులు, చిన్నారులు వేడుకల్లో పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 16**





## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ అంబేద్కర్‌నగర్ గుండు పోచమ్మ ఆలయం వద్ద దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పూజలు చేశారు. పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ వసంత్ రెడ్డి, వైస్ చైర్మన్ కోయల్‌కార్ గోవింద్ రాజ్, నాయకులు శ్రీనివాస్, మాతంగి రమేశ్, దాస్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 16**

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మహిళలు ఆర్థికంగా ఎదగాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. సోమవారం టోలిచౌకిలో మహిళా సంఘాల సభ్యులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, పొదుపు సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, ఎంఐఎం కార్పొరేటర్ల ప్రతినిధులు వజీ ఉజ్జమాసిద్ధిఖీ, మహ్మద్ హరూన్ ఫర్హాన్, బద్రుద్దీన్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 16**

## సేవలో యువత ముందుండాలి



ప్రజాసేవలో యువత ముందుండాలని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, నగర మాజీ మేయర్, మెహిదీపట్నం కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం రెడ్‌హిల్స్ డివిజన్‌లో స్థానిక కమిటీల ఎన్నికలు నిర్వహించారు. ఏ – బ్యాటరీ లైన్ బూత్ నం.18 ఎంఐఎం యూనిట్ అధ్యక్షుడిగా తొలిఓటు వేయబోతున్న షేక్ ఇంతియాజ్‌ను నియమించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ముస్తాక్ , రియాజ్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 16**

## వైద్యులు ఉత్తమ సేవలు అందించాలి



దవాఖానకు వచ్చే వారికి వైద్యులు ఉత్తమ సేవలు అందించాలని సూరజ్‌భాన్ సెక్టార్ వైద్యధికారి బద్దం రాజశ్రీ తెలిపారు. సోమవారం సూరజ్‌భాన్ సెక్టార్‌లోని వివిధ పీహెచ్‌సీ వైద్యులతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలతో బాధితులు దవాఖానకు వస్తుంటారని, సూచనలు సలహాలను అందిస్తూ చికిత్సలు అందించాలని తెలిపారు. సేవలపై మరింత ప్రచారం కల్పిస్తూ లబ్ధి పొందే విధంగా వైద్యులు ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో సూరజ్‌భాన్ ఏరియా పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. **- చార్మినార్, అక్టోబర్ 16**

## వేడుకలు సమన్వయంతో జరుపుకోవాలి



వేడుకలు సమన్వయంతో జరుపుకోవాలని అంజుమన్ ఈ అల్వీ అక్‌బరీ సంస్థ ఉపాధ్యక్షుడు హైదర్ అలీ జాఫ్రీ తెలిపారు. 40 రోజుల పాటు పాతనగరంలోని పలు అషూర్‌ఖానల ఆధ్వర్యంలో కొనసాగిన మొహర్రం సంతాప దినాల సందర్భంగా ఏర్పాట్లు చేసిన వివిధ విభాగాల అధికారులను సోమవారం సన్మానించారు. మొహర్రం సందర్భంగా వివిధ విభాగాల అధికారులు సహకారం అందించారని, పోలీసులు అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూశారని తెలిపారు. అనంతరం వివిధ సంస్థల కార్యనిర్వహకులు, అధికారులను ఆయన సన్మానించారు.
**- చార్మినార్, అక్టోబర్ 16**

## న్యాయవాదుల క్రికెట్ టోర్నీ.. విజేత లేబర్ కోర్టు జట్టు

**● మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాయికీర్తి బాబ్జీ**

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 16(నమస్తే తెలంగాణ): న్యాయవాదుల పరస్పర సహకార సంఘం రజతోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీలో హైదరాబాద్ లేబర్ కోర్టు జట్టు విజేతగా, రంగారెడ్డి కోర్టు జట్టు రన్నరప్‌గా నిలిచాయి. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సాయికీర్తి బాబ్జీ అందుకున్నాడు. క్రీడా దినోత్సవం నాడు ట్రోఫీలను బహూకరించనున్నట్టు నాంపల్లి కోర్టుల డైరెక్టర్ అర్మూల మహేశ్వర్ తెలిపారు. అదేవిధంగా.. న్యాయవాదులకు ఆటల పోటీలను సైతం నిర్వహించనున్నట్టు వివరించారు. క్రీడల నిర్వహణ అనంతరం బహుమతుల ప్రదానోత్సవాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మిగతా క్రీడల్లో కూడా అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొనాలని కోరారు. క్రీడల ప్రారంభోత్సవానికి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కోర్టుల జడ్జీలు ఎస్.శశిధర్‌రెడ్డి, బిఎస్. మధుసూదన్‌రావు హాజరయ్యారు.

## విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా..

మెహిదీపట్నం, అక్టోబర్ 16 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ అంబాగార్డెన్ ఫీడర్ సంతోష్‌నగర్, ఎస్‌బీఐ కాలనీ, అంబా గార్డెన్, గుడిమల్కాపూర్, క్రాంతి నగర్, జీవన్ కల్యాణ్ నగర్, హిల్ కాలనీ, విజయ్ సాయి అపార్ట్‌మెంట్స్, హుడా కాలనీ, సాయి గార్డెన్స్, దేవరత్న అపార్ట్‌మెంట్, విజయ్ సుశీల్ అపార్ట్‌మెంట్, గణేశ్ రెసిడెన్సీ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 : 30 నుంచి మధ్యాహ్నం 1: 30 గంటల వరకు, 11 కేవీ పి.ఎస్. నగర్ ఫీడర్ హాకీ గ్రౌండ్, పి.ఎస్.నగర్, మాసాబ్‌ట్యాంక్, యూనివర్సల్ బేకరి, ఆంధ్రాబ్యాంక్, జేఎన్‌టీయూ వెనకవైపు, శాంతినగర్, క్యాస్టిల్ హిల్స్, ఎన్‌ఎండీసీ, విజయ నగర్ కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం




బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం, రాజ్యాంగ విరుద్ధమని ఎంవీ ఫౌండేషన్ నేషనల్ కో – ఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, ఆశ్రిత ఫౌండేషన్ సెక్రటరీ నాగరాజు, ప్రణయ తెలిపారు. వారు సోమవారం బషీర్‌బాద్ ప్రెస్‌క్లబ్‌లో '' బాల్య వివాహల రహిత భారత్ '' వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. 18 ఏండ్లలోపు అమ్మాయి, 21 ఏండ్లలోపు అబ్బాయిలు పెండ్లి చేసుకోవడం చట్ట విరుద్ధమని చెప్పారు. కార్యక్రమంలో జనని ఫౌండేషన్ అధ్యక్షుడు రాచకొండ మల్లేశం, అనురాధరెడ్డి, అంజనేయులు పాల్గొన్నారు. - **రవీంద్రభారతి, అక్టోబర్ 16**

## అంతర్గత రోడ్లకు మరమ్మతులు



నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బీటీ రోడ్లకు జీహెచ్‌ఎంసీ సర్కిల్ –12 ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరమ్మతులు చేపట్టారు. మెహిదీపట్నం సెయింట్ ఆన్స్ కాలేజ్ మెయిన్ రోడ్, ఎంఎస్ కాలేజ్, అపూర్వ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో రోడ్లన్నీ గుంతలమయంగా మారడంతో స్థానికులు ఫిర్యాదులు చేశారు. స్పందించిన ఇంజనీరింగ్ అధికారులు సోమవారం బీటీ ప్యాచ్ వర్క్‌ను చేపట్టారు. పనులను ఎంఐఎం నాయకుడు సమీఉల్లా చాంద్ పరిశీలించారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 16**